విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శుక్రవారం 02 మే 2025 8 పేజీలు

కార్మిక హక్కులను కాపాడుకుందాం

జిల్లా వ్యాపితంగా మేడే సంబరాలు అంబరాన్ని అంటాయి. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, పారిశ్రామిక వాడలలో, కార్మిక వాడలలో, ఫ్యాక్టరీల వద్ద, ప్రధాన కూడలిలలో మేడే జెండాను ఎగురవేసి కార్మికులు వేడుకలను జరుపుకున్నారు. పలు ప్రాంతాలలో కార్మికులు ప్రదర్శనలు, అన్నదానాలు, రక్తదానాలు నిర్వహించారు. తమ హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బీజేపీని దేశం నుండి తరమికొట్టే వరకు పోరాడతామని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదంటూ నినదించారు.

- మేడే స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం
- హక్కులను కాలరాసేలా లేబర్‌కోడ్‌లు
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్
- ఘనంగా మేడే వేడుకలు
- ఒంగోలులో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర - ఒంగోలు : జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిర్వహించిన మేడే వేడుకలలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఒంగోలులోని అద్దంకి బస్టాండ్‌లోని ఒంగోలు ముఠావర్కర్స్ యూనియన్ నిర్వహించిన మేడే వేడుకలలో రవీంద్ర నాథ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కలను కాలరాస్తూ పాలన సాగిస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. శతాబ్దాల పోరాటాలతో మిగతా 2 లో ...

సీపీఐ కార్యాలయంలో..

పోరాడితే పోయేదేం లేదు..

సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : మేడే వర్ధిల్లాలి... ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాలతో ప్రపంచ కార్మికుల దినోత్సవం బాపట్ల జిల్లాలో గురువారం పండుగల జరిగింది. జిల్లాలో వాడవాడలా ఏఐటీయూసీ సీపీఐ జెండాలను అవిష్కరించారు. పలు ప్రాంతాల్లో రిక్షా యూనియన్‌లు, ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో తప్పెట్లతో డీజే పాటలతో ఉత్సాహంగా ఉరకలెత్తి కార్యికుల ఐక్యత చాటారు. ఏఐటీయూసీ సీపీఐ నాయకులు కార్మికుల చారిత్రాత్మక పోరాటాలు,మహానేతల త్యాగాలు, కార్మికులు చెమట చుక్కలతో రక్తార్పణంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకుందాం అని శపథం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలపై మండిపడ్డారు. కార్మికులు కన్నెర్ర చేస్తే మిగతా 2 లో ...

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర - సింగరాయకొండ : దేశంలోకెల్లా పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తు అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సింగరాయకొండ మండల పరిధిలోని ఊళ్లపాలెం గ్రామంలో మంత్రి స్వామి గురువారం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ రేపటి నుంచి అమరావతిలో నూతన అధ్యాయం ప్రారంభం సీఎం చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోంది ఆయన అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం.అనంతరం అదే గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన బీచ్ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన కూటమి 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనని ప్రతి నెలా రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ. 2,717 కోట్లు, ప్రకాశం జిల్లాలో రూ.2 లక్షల 83 వేల మందికి రూ.123 కోట్లు పంపిణీ చేస్తున్నామని, పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.2 వేలను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. పింఛన్ రూ 4 వేలకు పెంచాం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మత్స్యకారులకు వేట నిషేధ కాలభృతి రూ.10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచాం. ఎస్సి, బీసీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు, ఎస్టీలకు రూ.3.25 లక్షలు ఇవ్వబోతున్నామని తెలిపారు.

సీఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

- జిల్లా అభివృద్ధికి అధికారుల పనితీరు కీలకం
- జోనల్ ఇంఛార్జి అధికారి ఎం.టి. కణ్ణబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల ఆకాంక్షలు, సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడంపై అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంఛార్జి అధికారి ఎం.టి. కణ్ణబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరు, వాటి పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. అధికారుల పాత్ర జిల్లా అభివృద్ధికి కీలకమన్నారు. ఆయా శాఖల వారీగా సాధించిన పురోగతిని కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాల కృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాజిక పెన్షన్‌లు-వికలాంగ పెన్షన్‌ల వెరిఫికేషన్: దీపం -2బీ సోలార్ విద్యుత్ రక్షిత మంచినీటి సరఫరా వేసవిలో ఎదురయ్యే సవాళ్లు-పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.

దొంగలు అరెస్ట్
సొత్తు రికవరీ
8 లో..

దేశాభివృద్ధికి విద్యే కీలకం
నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)
8 లో..

కార్మిక హక్కులను కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

కార్మిక లోకం పోరాడి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను పారిశ్రామిక వేత్తలకు అనుగుణంగా, కార్మికుల శ్రమను దోచుకునేలా 4లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చారన్నారు. కార్మికులు కనీసం యూనియన్‌ను ఏర్పాటు చేసుకునే హక్కును కూడా కోల్పోతున్నారన్నారు. దేశం నుండి మతోన్మాద బిజెపిని తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతు దేశంనేడు సంక్లిష్ట పరిస్థితిలోఉన్నదని కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు.కాశ్మీర్ పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులను 28మందిని అత్యంత పాశవికంగా కాల్చిచపారు ఈ దాడి దేశంలో ని రక్షణ రంగం,నిఘా వర్గాల వైఫల్యం కారణంగానే జరిగిందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి ప్రకటించడంఅంటే ఇంతకంటే వైఫల్యం మరొకటి లేదని అయన అన్నారు.అందుకే దేశంలోని కార్మిక వర్గం, దేశ ప్రజలు ఈ దేశాన్ని మేడే పర్వదినం సందర్భంగా సిపిఐ జిల్లా సమితి కార్యాలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ముదివర్తి రాఘవరావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం నగరం లోని డి మార్ట్ సెంటర్, రిమ్స్ హాస్పిటల్, నెల్లూరు బస్టాండ్, బి యస్ యన్ యల్ కార్యాలయం, అద్దంకి బస్టాండ్ ముఠా కార్మిక సంఘం కార్యాలయం, ఆర్ టి సి బస్టాడ్, ఎలక్ట్రికల్ ముఠా, బేవరేజస్ గూడౌన్ లవద్ద జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్,యు. ప్రకాశరావు,యస్. డి. సర్దార్, కారుమూడి నాగేశ్వరరావు, ఐ. రామయ్య,నూనె మోహన్ రావు,బి.యస్.యన్.యల్ నాయకులు కె.అంజయ్య,బ్యాంక్స్ యూనియన్ నాయకులు పి. కె. రాజేశ్వరరావు, సుబ్బారావు, రాజీవు, యస్ టి యు నాయకులు ఆదినారాయణ,ముఠా కార్మిక సంఘం నాయకులు సుభాన్ నాయుడు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకట్రావు,పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

ఒంగోలు మండలంలో..

మేడే.సందర్భంగా సి. పి.ఐ. ఒంగోలుమండల సమితి ఆధ్వర్యంలో ' కరవది అన్ని సెంటర్‌లలో ఉలిచి గ్రామము లో అన్ని చోట్ల జెండాలను ఎగుర వేసి మే డే ఉత్సవాలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. సీనియర్ నాయకులు శీతారామయ్య 'రైతు సంఘం జిల్లా అధ్యక్షులు,హనుమారెడ్డి,సి.పి.ఐ. ఒంగోలు మండల కార్యదర్శి గద్దల రవి,జయరావు, ప్రభుదాసు, నర సింహ రావు, సాం సన్. కరవది హనుమంత రావు, భుజంగరావు, సురేష్., శ్రీను, అద్దంకి లెనినబాబు ' వెంకటాచార్యులు, సుబ్బారావు, యకోబు తదితరులు పాల్గొని మే డే . కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

సిపిఐ న్యూడెమోక్రసీ అధ్వర్యంలో...

కార్మికులు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మిక వర్గ హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు కార్మికులకూ పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ కార్మిక వర్గ పోరాట దినం మేడే సందర్భంగా... భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు),సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని మరి చెట్టు కాలనీ, ప్రగతి కాలనీ, రామ్ నగర్ ఒకటో లైను, ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనం నందు జండా ఆవిష్కరణ చేసారు. అనంతరం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక దీక్ష దినాన్ని ఆవశ్యకతను వివరిస్తూ జరిగిన దృశ్య మాలిక కళా ప్రదర్శనను ఉద్దేశించి అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, అరుణోద రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, చక్కరిక్క వర్కర్ సీనియర్ నాయకుడు నారాయణ, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోజెష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, పిడిఎస్యు నాయకులు రాజశేఖర్, శ్యాం,కార్మిక నాయకులు తిరుమల రావు,నారాయణ, సీతారావమ్మ, అమ్మాజీ, పద్మ, సుజాత పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

ప్రపంచ కార్మిక దీక్షా దినం మేడే సందర్భంగా ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎర్రజెండాను సీనియర్ కమ్యూనిస్టు నాయకులు లింగ వెంకటేశ్వర్లు గారు ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే వర్ధిల్లాలని, ప్రపంచ కార్మికులారా ఏకం కండని, సామ్రాజ్యవాదం నశించాలని, వామపక్ష శక్తుల ప్రజాస్వామిక శక్తుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు ఇచ్చారు. మేడే అమరవీరులకు ప్రజా సంఘాల నాయకులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర రావు మాట్లాడుతూ ఆనాడు కార్మిక వర్గం మెరుగైన జీవితం కోసం ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి రక్త తర్పణ గావించి ఈ ఎర్రజెండాను సృష్టించి అనేక హక్కులను సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ కత్తి కళ్యాణ్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బీసీ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తానావు, బహుజన నాయకులు మిరియం అంజిబాబు, బహుజన రచయిత పిన్నిక శ్రీనివాస్, ప్రముఖ రచయిత మొగిలి దేవప్రసాద్, గ్రంథాలయ ఉద్యమ నాయకులు మంచి కంటి వెంకటేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డాక్టర్ నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మిక నాయకులు ఆచారి పాల్గొన్నారు.

నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం ఉద్యమించాలి

సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆధ్వర్యంలో..

ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా ఒంగోలులోనే చర్చి సెంటర్ బి.ఎస్.ఎన్.ఎల్. కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో, పీడిత ప్రజల ప్రియతమ జెండా ఎర్రజెండాను జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో కార్మిక వర్గం ఎనిమిది గంటల పని దినం కోసం మెరుగైన జీవితం కోసం పోరాడి రక్త తర్పణ గావించి ఎర్రజెండాను సృష్టించిన రోజని అన్నారు. ప్రజా రచయిత మొగిలి దేవప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి రక్తతర్పణ గావించి ఈ ఎర్రజెండా సృష్టించిన రోజని ఆ కార్మిక వర్గం స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు ముందుకు నడవాలని అదే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ నాయకులు వసంతరావు, పి. శ్రీనివాస్, బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు గుంటూరు మస్తానావు, బహుజన నాయకులు మిరియం అంజిబాబు, శేషారెడ్డి పాల్గొన్నారు

వైసీపీ కార్యాలయంలో...

జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో మే డే సందర్భంగా జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గురవయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది తదనంతరం వైవీ సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ చుండూరు రవిబాబు, బత్తుల బ్రహ్మానందరెడ్డి (ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు) జూపూడి ప్రభాకర్(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) మాదాసి వెంకయ్య ,సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్ పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో..

గత 139 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం విశేష త్యాగాలతో సాధించుకున్న అనేక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునే వరకు పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డివిఎన్ స్వామి అన్నారు. స్థానిక ఈమని పాలెంలో సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో జరిగిన మేడే సభలో ఆయన ప్రసంగించారు.

సీపీఐ జెండాలను ఆవిష్కరించిన కేవీవీ

విశాలాంధ్ర-మద్దిపాడు, నాగులుప్పలపాడు : కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.వి ప్రసాద్ విమర్శించారు. గురువారం మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి, మారెళ్ళ గుంట పాలెం, నర్సయపాలెం, అంజయ్య నగర్, తదితర గ్రామాలలో కార్మిక దినోత్సవం పునస్కరించుకొని సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. మారేళ్ళగుంటపాలెం కామ్రేడ్ నల్లూరి అంజయ్య స్తూపం వద్ద గ్రామ శాఖ కార్యదర్శి నల్లూరి రామారావు, నర్సాయపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద గ్రామ శాఖ సహాయ కార్యదర్శి నలబోతు శ్రీనివాసరావు అంజయ్య నగర్ సిపిఐ కార్యాలయం వద్ద గ్రామ శాఖ కార్యదర్శి అంగలకుర్తి వెంకటరావు, బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లా సమితి సభ్యులు మద్దులూరి అంజయ్య, పెద్దకొత్తపల్లి గ్రామంలోని వంగలవారి దిబ్బ పార్టీ సీనియర్ సభ్యులు బండి కోటిరెడ్డి, బొడ్రాయి సెంటర్ వద్ద గ్రామ శాఖ సహాయ కార్యదర్శి నాతాని కోటిలింగం, అరుంధతి నగర వద్ద పార్టీ సీనియర్ సభ్యులు పూనూరి లేవి, మాజీ సర్పంచ్ కామ్రేడ్ నల్లూరి రామస్వామి విగ్రహం వద్ద గ్రామ శాఖ కార్యదర్శి నల్లజర్ల శ్రీనివాసరావు సిపిఐ జెండాలను ఆవిష్కరించారు.

కార్మికుల అండ ఎర్రజెండా

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కార్మికుల అండ ఎర్రజెండా అని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి డి.శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో గురువారం జరిగింది. సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ జండాను రామయ్య, కార్ మోటార్ వాహనాల స్టాండ్ వద్ద ఏఐటీయూసీ జండాను డి.శ్రీనివాస్ ఎగురవేశారు. సీపీఐ నియోజక వర్గ కార్య దర్శి శ్రీనివాస్ మేడే కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ చికాగో నగరంలో శ్రామికులకు పెట్టుబడి దారులకు మధ్య తీవ్ర ఘర్షణలు నెలకొంది. ఎన్నో గంటలు చేయవలసిన శ్రమ కేవలం 8 గంటలకు కుదించబడింది అన్నారు. అప్పటి నుండి కార్మికులు ఈ ఎర్రజెండాను తమ అజెండాగా మేడే రోజున ఎగరేసి వారిని స్మరించు కుంటున్నారు. సిపిఐ మల్లికార్జున, శ్రీను, వెంకటేశ్వర్లు, శాంతయ్య, ఎన్ఆర్ఎస్ వర్కర్స్ ఏ.శ్రీను,బి. శ్రీను, మస్తాన్, చెన్నయ్య, కోటి, నాసర్ వలి, కోటి,వెంకటరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం అంబులెన్స్ ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో రాచర్ల మండలం సత్యవోలు గ్రామానికి చెందిన కత్తి కిషోర్ మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో తీవ్రంగా గాయపడ్డ కత్తి కిషోర్‌ను మొదట గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం నంద్యాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సురేష్ తెలిపారు.

పోరాడితే పోయేదేం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

కాలిపోతారని హెచ్చరించారు.

– బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ జిల్లా కేంద్ర బాపట్లతో పాటు కర్లపాలెంలోని పలు ప్రాంతాల్లో కార్మిక నాయకులతో కలిసి ఏఐటీయూసీ సీపీఐ బీకేఎంయూ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల్లో స్ఫూర్తి నింపిందన్నారు. కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ స్ఫూర్తితో కార్మిక చట్టాల రక్షించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.చీరాల నియోజకవర్గంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటి దాసు,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్‌బాబు, బాసి పైడయ్య నేతృత్వంలో మున్సిపల్ కార్మికులు,ఆటో యూనియన్, డీజేలు,డప్పు వాయిద్యాలతో ఉత్సాహమైన ర్యాలీ నిర్వహించారు. అద్దంకి నియోజకవర్గంలో కేవీఎల్ ప్రసాద్, షేక్ మహ్మద్‌ముస్తాఫా నేతృత్వంలో వాడవాడలా ఎర్ర జెండాలను ఎగరవేశారు. రేపల్లెలో అంగన్‌వాడీ జిల్లా కన్వీనర్ వాణిశ్రీ, బాలాజీ, నాగాంజనేయులు,బిజ్జాలు నేతృత్వంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేమూరు నియోజకవర్గంలో బండారు శ్రీనివాసరావు, బావిరెడ్డి ప్రభాకర్ నేతృత్వంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.

కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-దర్శి : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమాన్ని ఎఐటియుసి దర్శి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె హనుమంతరావు మాట్లాడుతూ చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం సాధించడం కోసం శ్రామికులు పోరాటం చేసి ప్రాణాలు అర్పించి ఎనిమిది గంటల పని దినాలు సాధించారు. కార్మికులకు కనీస వేతనం కావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. అనేక కార్మిక చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు, శ్రామికులకు,కర్షకులకు, రైతు కూలీలకు అండగా నిలిచిన సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. ముందుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద మేడే సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేడే కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరకొండ శ్రీను, విజయ్ మున్సిపల్ యూనియన్ నాయకులు ఇత్తడి ఇర్మియా, శ్రీకాంత్, నవీన్, ఓడిసె నాగేశ్వరరావు, వెంకటయ్య, ఆరు నూరి బాబు, ఎన్ఎస్పి యూనియన్ నాయకులు శేఖర్, కోటేశ్వరరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటరావు శీను, శివయ్య, ఆటో యూనియన్ నాయకులు సుబ్బారెడ్డి, సిహెచ్ అరుణ, అంజమ్మ ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ మాజీ నాయకులు జపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, ఎస్కే పీరా, అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల త్యాగాల గుర్తు ఎర్రజెండా

విశాలాంధ్ర-కొండపి : కార్మికుల త్యాగాల గుర్తే ఎర్రజెండా అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి అన్నారు. స్థానిక టంగుటూరు రోడ్‌లోని పొగాకు వేలం కేంద్రం వద్ద మేడే కార్యక్రమంలో భాగంగా గురువారం కార్మిక సంఘాలు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల ఏఐటీయూసీ నాయకులు కొమ్ము రమేష్ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ కొండపి నియోజకవర్గం కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా శ్రమ జీవులు నిర్వహించుకునే పండుగే మేడే అన్నారు. 139వ మే డే ను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొమ్ము రమేష్ , పొగాకు బోర్డు కార్మిక సంఘ నాయకులు అంజన్న, పి సుబ్బారావు, ఎం సిద్దయ్య, ఏ ఆంజనేయులు, పి ప్రభాకర్, కె రామయ్య, ఎం వెంకటనారాయణ, వై బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మే డే స్ఫూర్తిగా లేబర్ కోళ్లకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికులపై ఉందని సిఐటియు నాయకులు రావెళ్ల మాలకొండయ్య అన్నారు. గురువారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద, ప్రజాసంఘాల కార్యాలయాల వద్ద మేడే వేడుకలను సిఐటియు జెండాలను పత్తిపాటి అనాధరావు, వీఆర్ఏ అంజయ్య ఆవిష్కరించారు. ఈ జెండా ఆవిష్కరణలో మండల ఈవో ఏ అధ్యక్షులు అలేఖ్య, అంగనవాడి యూనియన్ నాయకురాలు రాయల రమాదేవి, పాఠశాల ఆయా నాయకులు భోగం చెన్నమ్మ, మరియమ్మ, గ్రామ సేవకుల మండల కార్యదర్శి భోగమువెంకటయ్య పాల్గొన్నారు.

కార్మిక హక్కుల నిర్వీర్యానికి కుట్ర

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని సీపీఐ మండల కార్యదర్శి జి.వి.గురునాథం అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఎఐటియుసి నాయకులు వై.కనకరత్నా చారి ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి జి.వి.గురునాథం మాట్లాడుతూ మేడే కార్మికులకు పండుగ రోజు అన్నారు. ప్రపంచంలోని కార్మికులు మే 1వ తేదీని తమ హక్కుల సాధన దినోత్సవంగా పరిగణిస్తారన్నారు. 1886వ సంవత్సరంకు ముందు కార్మికులు వెట్టి చాకిరీతో మగ్గిపోతూ రోజుకు 18 గంటలు పనిచేసేవారని శ్రమ దోపిడీకి మగ్గిపోతున్న కార్మికులు పోరాటాలతో 8 గంటల పనిదినాలను సాధించుకున్నారని ఆయన తెలిపారు. ఆ రోజు జరిగిన పోరాటాల్లో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మండలంలో అవినీతి పాలన సాగుతోందని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. అధికారంలో లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. ప్రజా నాట్యమండలి అధ్యక్షులు జి.శ్రీనివాసా చారి విప్లవ గేయాలను ఆలపించారు.

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం కార్మిక సంఘాలు, ఏఐటియుసి ఆధ్వర్యంలో రిక్షా వర్కర్స్ యూనియన్, మరియు కార్మికులు మేడే జెండాను ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విశ్వరూప చారి, మరియు పూర్ణ కంటి తిరుమలయ్యలు మాట్లాడుతూ శ్రమ జీవులు నిర్వహించుకునే పండుగే మేడే అన్నారు. మండల కేంద్రం అయినా దోర్నాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు, రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు మేస్త్రీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో గురువారం ఏపీ 1104 యూనియన్ విద్యుత్ కార్మిక సోదరులు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి డివిజన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జండాను

ఆవిష్కరించటం జరిగింది. అనంతరం పలువురు మాట్లాడుతూప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కే సిహెచ్ నాగయ్య, మరియు డి మనోహర్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వీ.మనీష్ బాబు, ఏ.రమణారెడ్డి, వై ఏకోనారాయణ, పి వెంకటేశ్వర్లు, డివి కిషోర్, జి సురేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కార్మికులకు అండ ఎర్రజెండా, కార్మికుల హక్కుల కోసం పోరాడే పార్టీ సీపీఐ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. పట్టణంలోని గుజ్జుల యల్లమందారెడ్డి భవన్ నందు గురువారం సయ్యద్ మౌలాలి జెండా ఎగరవేశారు. అనంతరం కార్మికులు ర్యాలీగా పట్టణములో పలుచోట్ల ఏఐటియుసి అనుబంధ సంఘాల జెండాలను ఆవిష్కరించారు. నియోజవర్గ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, ట్రక్టర్ యూనియన్ అధ్యక్షుడు ఈర్ల రామయ్యలు జెండా ఎగరవేశారు . కార్మికుల దినోత్సవం మేడే వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మేడే శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచి పెట్టారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఇర్రి వెంకటరెడ్డి, సిపిఐ కనిగిరి సహాయక కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మోహన్ రావు, బీమలదిన్నె మాలకొండయ్య, మహేష్, సురేష్, నారాయణ, ఎస్ కే ఖాజావలి, నారాయణరెడ్డి, ప్రసాద్,భవన కార్మికుల నిర్మాణ సంఘం, అప్పి ఆటో యూనియన్ల సంఘం, డాక్టర్ యూనియన్ , సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్, సిపిఐ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాడాలి

విశాలాంధ్ర-కొమరోలు : మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాడాలని ఏఐటియుసి జిల్లా నాయకులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. మే డే సందర్భంగా మండల కేంద్రమైన కొమరోలులో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగరవేసి ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు షేక్ మొహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ పోరాటం ద్వారా 8 గంటల పని దినం సాదించుకున్నామని, మోడీ ప్రభుత్వం లేబర్ చట్టాల పేరుతో 12 గంటల పని భారాన్ని కార్మిక వర్గం మీద మోపటానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మిక వర్గానికి కనీస వేతనం 21,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఏఐటియుసి నాయకులు వెలగనేని శ్రీనివాస నాయుడు, దమ్మారపు బాబు, మంద చిన్నరాజు, దాసరి శ్రీనివాసులు, డి.బాల అంకయ్య, మంద చిన్నరాజు ఉరఫ్ బుజ్జి, గిద్దలూరు ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు, అల్లినగరం ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు, రెడ్డిచర్ల, పోసుపల్లి ఆటోస్టాండ్ ఏఐటియుసి యూనియన్ నాయకులు, డ్రైవర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

విశాలాంధ్ర-పిసీపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని మండలంలో వాడవాడలా పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాలను ఎగురవేసి కార్మిక ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం కాలరాస్తోందని విమర్శించారు. మరలా పోరాటంతోనే వాటిని మరలా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, జట్టు కలాసీలు తదితర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని మేడే ఉద్దేశాన్ని వివరించారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మే 'డే' వేడుకలు

- పలు చోట్ల కార్మిక జెండాలు ఆవిష్కరణ
- కార్మిక హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వం
- హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి
- ఏఐటీయూసీ నేత అందే పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశింల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందె మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా నేడు బిజెపి పాలకవర్గం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక చట్టాల్లో అనేక మార్పులు తీసుకొస్తూ కార్మికులకు తీవ్ర నష్టాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నేడు తిరిగి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, మరోవైపు పేదలపై విపరీతమైన పన్నుల భారాన్ని మోపుతుందని విమర్శించారు. మరోవైపు లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, ఎయిర్ ఇండియా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఉక్కు పరిశ్రమ, పోర్టులు, అలాగే 16 లక్షల మంది కార్మికులు కలిగి దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తున్న రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బూచి చూపుతూ ఆదాని, అంబానీ లకు కారు చౌకగా అప్పజెప్పేందుకు తహతహలా డుతుందని నాసరయ్య విమర్శించారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్ కె కాసిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న,పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి, పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో, భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాలతో, గ్రామ ప్రారంభంలో 23 అడుగుల ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట జరిగింది. భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో మండలములోని భక్తులు గ్రామంలోని ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని మిట్టమీదిపల్లె గ్రామంలో శ్రీ పట్టాభిరామచంద్ర స్వామి విగ్రహా ప్రతిష్టలో గురువారం గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిట్టమీద పల్లె గ్రామంలో శ్రీ పట్టాభి రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్ లో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి దారి పొడవునా ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ వైష్ణవి గార్డెన్స్ చేరుకొని వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి తన పుట్టిన రోజు కేక్ ను ఆయన కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వైసీపీలోని వివిధ విభాగాల అధ్యక్షులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రం దోర్నాలలో స్థానిక నటరాజ్ సెంటర్ నందు మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు కేకు కట్ చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ భర్త గుమ్మ పద్మజా యల్లేష్,షేక్.షేక్షావలి. వెంకటేశ్వర రెడ్డి, కొత్తూరు కృష్ణారెడ్డి, దూదేకుల కాశింపిరా , పొందుగూల వెంకటరెడ్డి, కిక్కురి నారాయణరెడ్డి, చిన్న దోర్నాల ఎంపీటీసీ వెంకటరెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర మునిసిపల్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా రామచంద్రరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మునిసిపల్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీగా వేమిరెడ్డి రామచంద్రరెడ్డి అధికారికంగా నియమితులయ్యారు. వేమిరెడ్డి రామచంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మునిసిపల్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీగా నియామకం చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు, నాపై నమ్మకంతో నన్ను సిఫార్సు చేసినందుకు గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గిద్దలూరు మునిపాలిటీలో వైసీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రామచంద్రరెడ్డి తెలిపారు.

కనిగిరిలో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - కనిగిరి: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను కనిగిరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సీపీఐ కార్యాలయం వరకు కార్మికులతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ స్థానిక దర్శి చెంచయ్య భవనం వద్ద మేడే ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యాసిన్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంతిమ విజయం శ్రామిక వర్గానిదేనని పెట్టుబడిదారి వర్గం తన ఉనికిని కోల్పోతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ అన్నారు. ఎందరో కార్మికుల బలిదానాల ఫలితంగా నేడు కార్మిక, శ్రామిక, కర్షక వర్గాలకు 8 గంటల పని దినంగా కల్పించడం జరిగిందన్నారు. రోజుకి 16 గంటల నుంచి 20 గంటల వరకు వీరి చేత వెట్టి చాకిరీ చేయించడంతో విసుకు చెందిన కార్మిక, శ్రామిక వర్గాలు 1886 మే 1న చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం 3 లక్షలకు పైగా కార్మికులు సమ్మె చేయడం జరిగిందన్నారు. కార్మికుల ఐక్యతను వారి పోరాట పటిమను చూసిన ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు పాశవిక చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పందిటి మోహన్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి నాయకులు కామ్రేడ్ నాసర్వలి, అధ్యక్ష కార్యదర్శులు అశోక్, కోటయ్య, గంగవరపు కిరణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి, విజయమ్మ, దీపిక, శైలజ, స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ నాయకులు సునీత, పుల్లమ్మ, నాగమ్మ భవన నిర్మాణ సంఘం నాయకులు కె.కృష్ణారెడ్డి, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐవి రెడ్డి, బుజ్జి, అక్బర్ వలి, యువజన సంఘం నాయకులు మీరావలి, అమృల్లా, షరీఫ్, నాయబ, మహిళా సంఘం నాయకులు అంకమ్మ, పాల్గొన్నారు.

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : గుంటూరు జిల్లా లామ్‌లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

విశాలాంధ్ర - అద్దంకి : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అద్దంకి పట్టణంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రామ్‌నగర్‌లో ఏఐటీయూసీ స్ట్రీట్ వెండర్స్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ అద్దంకి నియోజకవర్గం అధ్యక్షులు కేవీఎడి ప్రసాద్ మేడే జెండాను ఆవిష్క రించారు. కార్యక్రమంలో స్ట్రీట్ వెండర్స్ అధ్యక్షులు కేశవులు, కార్యదర్శి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

రేపల్లెలో....

పట్టణంలోని ఇసుకపల్లి గిద్దంగుల ముఠా కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఏఐటీయూసీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కన్వీనర్ సింగం వాణిశ్రీ, పడమటి బిక్షాలు, కోన శ్రీను ఆధ్వర్యంలో గురువారంఎర్రజెండాను ఎగురవేసి కార్మికులు నినాదాలు చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గిద్దంగుల ముఠా కార్మికుల నాయకులు కర్ర రవిబాబు, బొల్లెద్దు రత్న కిరణ్ (చిన్న) మేరగ వసంతరావు, చేబ్రోలు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, ఆర్టీసీ బస్టాండ్‌ల వద్ద....

కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూల చట్టాలను తీసుకువస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు పిలుపునిచ్చారు. 139వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెటింగ్ యార్డు, రింగ్ రోడ్డు, రైల్వేస్టేషన్, ఓల్డ్ టౌన్, ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ కార్యాలయం, పెనుమూడి ఆటో స్టాండ్ అల్యూమినియం కార్మికులు, తదితర సెంటర్లలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడేను పురస్కరించుకుని రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తమ ఆటోలతో రేపల్లె నుండి పెనుమూడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఐటీయూసీ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, ముత్యాల దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ల నాయకులు నాగరాజు, గాలి ఏసుదాసు, శ్రీనివాసరావు, వీరబాబు, శ్రీను, జాన్, సాంబయ్య శ్యాం,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి. కమలాకరరావు, విజేంద్రరావు, మార్కెటింగ్ యార్డు యూనియన్ నాయకులు సమ్మెట శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో...

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని సీపీఐ కార్యాలయంలో గురువారం మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండా ను సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్, భవన నిర్మాణ కార్మికులు కె. సత్యనారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

- న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో...

రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఉచిత న్యాయ విజ్ఞాన కార్యక్రమం చట్టాల పట్ల అవగాహన గురువారం రేపల్లె రైల్వే స్టేషన్ వద్ద ఆటో కార్మికులతో కలిసి మేడే వేడుకలు నిర్వ హించారు. మండల పారా లీగల్ వాలంటీర్లు ఆర్ శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్‌లు పాల్గొని లేబర్ యాక్టు వాటి వలన కార్మికులకు కలిగే ప్రయో జనాలు వివరించారు. ఆటో కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

- సంతమాగులూరు మండలంలో....

ఎందరో మహనీయులు తమ రక్తాన్ని చిందించి..ఆ రోజులను చారిత్రాత్మక రోజుగా మార్చారు. అది నేడు 'మేడే' గా.. చైతన్య దినంగా కార్మిక లోకం సంబరాలు చేసుకుంటున్నారని ఎస్టీయూ నేత షేక్ ముస్తఫా, సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి ఏసోబు, సహాయ కార్యదర్శి షేక్. కాలేషాగారి ఖాదర్ బాషా పేర్కొన్నారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) పురస్కరించుకొని సంతమాగులూరు మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతమాగులూరు, పుట్టా వారిపాలెం, ఏల్చూరు, కొమ్మాలపాడులలో ఏఐటీయూసీ జెండాలను యలమందయ్య, కొండయ్య, ఏసోబు, ఖాదర్ బాషా ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈకార్యక్రమంలో సీపీఐ బాపట్ల జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మేకల వెంకాయమ్మ, రమణయ్య, బూదాల వీరయ్య, షరీఫ్, గుర్రం ఏడుకొండలు, మొగిలి వెంకటేశ్వర్లు, పోలెబోయిన పెద్దిరాజు, షేక్.మౌలాలి, డ్రైవర్ ముస్తఫా, చీదర కొండయ్య, మాదాల వెంకటేశ్వర్లు, మిన్నెకల్లు ప్రసాద్, లక్ష్మీనారాయణ, మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిట్టిమాల కాంతారావు, అంగన్వాడీ మండల కన్వీనర్ కోటేశ్వరమ్మ, మరియమ్మ, ఎస్తేరు రాణి, రాజ్యలక్ష్మి, ఆదిశేషమ్మ, బసవలక్ష్మి, నాగమల్లేశ్వరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, అధ్యక్షుడు కె.దానయ్య, సెంట్రల్ కమిటీ జాయింట్ సెక్రటరీ కె.నిరీక్షణరావు, సభ్యులు జి.కాళిదాసు, ఎన్. వెంకటేశ్వర్లు, పి.దాసు, కృష్ణసూరి, జరీనా, అంకమ్మ, జానీ, రామిరెడ్డి, తోడేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

- నిజాంపట్నం మండలంలో..

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించుకుని నిజాంపట్నం మండలం కూచినపూడి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా మేడే జెండాను కొక్కిలిగడ్డ రాజు, బొర్రా నాగమల్లేశ్వరరావు ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించవచ్చు చట్టాలను సవరిస్తూ కార్మికులను కష్టాల పాలు చేస్తోందని ఆయన ఆరోపించారు.కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు సంఘటితత పోరాటాలకు సిద్ధం కావాలని నాగమల్లేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో దున్నా అబ్రహం లింకన్, బొర్రా వెంకటస్వామి, అంకాలు, క్రాప జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీహర్ష ఆధ్వర్యంలో స్టాఫ్ నర్స్ డి.ధనలక్ష్మి, పీవీ.నరసమ్మ లు పూనూరుకు చెందిన కె బాల సంజీవని కి, సాయంత్రం 3.55 నిమిషములకి ప్రసవం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బిడ్డ బరువు 2.5కి గ్రా ఆడబిడ్డ తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని,మండల పరిధిలో ఎవరైనా తొలి సాధారణ కాన్పు అయి రెండో గర్భిణీ పైబడిన వారు యద్దన పూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా కాన్పు చేయడం జరుగు తుందన్నారు. అలాగే పుట్టిన వెంటనే బిడ్డకు తగిన టీకాలు , పుట్టిన తేదీ సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు

మోదీ సభను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగనున్న ప్రధాని నరేంద్ర మోదీ సభకు జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని సభకు చీరాల నుండి పెద్ద ఎత్తున తరలిరానున్న ప్రజానీకానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించా రు. కూటమి పార్టీల నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంత పెద్ద సభ విజయవంతం కావాలంటే అధికార యంత్రాంగ మొక్కటే కష్టపడితే సరిపోదని, పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, గుద్దంటి చంద్రమౌళి, నాసిక వీరభద్రయ్య, గంజి పురుషోత్తం, సిద్ది వెంకట బుచ్చేశ్వర రావు, తెదేపా, భాజపా, జన సేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- టీడీపీలోకి చేరికలు

చీరాల పట్టణం 29వ వార్డులో వల్లెపు వేణు ఆధ్వర్యంలో వంద కుటుంబాలవారు టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక శక్తికి నిలువుటద్దం మేడే

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. బాపట్ల, కర్లపాలెం మండలంలో నాయకులు ఎర్రజెండాలు ఎగరవేసి కార్మికుల ఐక్యత చాటారు. డప్పు వాయిద్యాలతో ర్యాలీతో ఉత్సాహంగా మేడే వేడుకలను పండుగలా నిర్వహించారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఎగరవేశారు. పట్టణంలోని ఏఐటీయూసీ ఎర్ర కండువాలా ముఠా యూనియన్ కార్యాలయం వద్ద ముత్తిరెడ్డి శ్రీని వాసరావు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు. అంబేడ్కర్ సర్కిల్ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్కా వెంకటరామకృష్ణారెడ్డి సీపీఐ జెండాను, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు ఏఐటీయూసీ జెండాలను వేరు వేరుగా ఎగరవేశారు. తాలూకా కార్యాలయం వద్ద సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు, మూడోవ వార్డు, సీబీజెడ్ చర్చి, ఉప్పరపాలెం రోడ్ పలు చోట్ల సీపీఐ పతాకావిష్కర ణలు చేశారు. సివిల్ సప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉమామహేశ్వ రరావు జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యా లయం వద్ద కోటి దాసు, మల్యాద్రి, డీవీ సుబ్బారావు, నాగమణి,కుమారి విజయలక్ష్మిలు ఆవిష్కరించారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలో 139 వ మేడే వేడుకలు అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య(న్యూ), అనుబంధ సంఘం ప్రజాతంత్ర చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న బజార్ నుండి వేటపాలెం గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని చిన్న బజార్, వేటపాలెం సెంటర్, రామనగర్, దేశాయిపేటలలో జెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో వార్తకోట సుబ్బా రావు,నాయుని సుబ్రమణ్యం, పింజల భూషణ్ బాబు, లేళ్ల రమేష్, ఉమ్మిడి సింగు నాగేంద్రుడు, గుత్తి హనుమంతరావు, ఉమ్మడి సింగి సూర్య నారాయణ, వట్టివేల రంగనాథ్, లేళ్ల రమేష్, ఏఐఎఫ్టియు(న్యూ) నాయకులు, సీపీఐ నాయ కులు, మీరావలి, నాగ మనోహర్ లోహియా, సూ ర్యనారాయణ, గౌరీ శంకర్రావులు పాల్గొన్నారు.

గన్నవరం సెంటర్‌లో....

విశాలాంధ్ర - మార్టూరు : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గన్నవరం సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జాతీయ నాయకులు మహమ్మద్ భాషా తదితర నాయకులు ప్రసంగించారు. స్థానిక నేతాజీ నగర్ కాలనీలోని బొమ్మల సెంటర్లో ఉమ్మడి గుంటూరు జిల్లా పౌర హక్కుల సంఘం నాయకు డు శిఖనం చిన్నా ఆధ్వర్యంలో నాయకులు జండా ఆవిష్కరణ చేసి మేడే వేడుకలు నిర్వహించారు. సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో మార్టూరు సిఐటియు కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద నాయకులు కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఆవి ష్కరణ చేసి మేడే వేడుకలు జరుపుకున్నారు.. బొల్లా పల్లి టోల్ ప్లాజా వద్ద సిఐటియు రాష్ట్ర కార్యదర్శికే. ధనలక్ష్మి, జిల్లా నాయకులు మజుందార్, ఆధ్వ ర్యంలో జండా ఆవిష్క రించారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హను మంతరావు, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, టోల్ ప్లాజా యూనియన్ నాయకుడు రాజశేఖర్, బి. సూరిబా బు,సుజాత తస్లీమా బెన్నీ, చిన్న నాగేశ్వ రరావు,అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెయింటర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో....

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెం పెయింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్మికులు సంపద సృష్టి కేంద్రం వద్ద జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికుల ఉద్దేశించి కార్యదర్శి ఈ పూరు విజయబాబు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రపంచ కార్మిక దినోత్సవం ఏర్పడి కార్మికులకు పని దినాలు కేటాయించ బడ్డాయి అన్నారు.

వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించి ఎనిమిది గంటల పనిదినాన్ని ప్రపంచవ్యాప్తంగా అమలు చేసిన రోజును మేడేగా నిర్వహించు కుంటారని ఆయన అన్నారు. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కోట్రా నాంచారయ్య, ఏసుబాబు, బాలాజీ, శివయ్య, వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, గుళ్ళపల్లి పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - జె.పంగులూరు : అమరావతిలో ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా జరిగే అమరావతి పునః ప్రారంభోత్సవ సభ మండలం నుంచి వెళ్లేందుకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి, డిప్యూటీ సీఈఓ బి.బాలమ్మ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని తగిన సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంగులూరు మండల ప్రత్యేక అధికారి అంత రాజు, ఎంపీడీఓ స్వరూపరాణి, పంచాయతీరాజ్ ఏఈ గద్దం హను మంతరావు,ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు, ఏపిఒ సంతోషం,ఏఎన్ఏంలు, మహిళా పోలీస్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

150 కార్లలో మోదీ సభకు పయనం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు

విశాలాంధ్ర - జె.పంగులూరు : అమరావతి పునర్ నిర్మాణ సభకు బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు కొండమూడి బంగారుబాబు ఆధ్వర్యంలో జిల్లాలోని 5 నియోజకవర్గాల నుండి 150 కార్లలో అమరావతి సభకు శుక్రవారం ఉదయం బయలుదేరుతున్నారని దీని కోసం ప్రతి నియోజకవర్గంకు ఒక ఇంచార్జి ని నియమించారని, అద్దంకి నియో జకవర్గంకు ఇంచార్జిగా పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెంకు చెందిన జాగర్లమూడి యల మందరావును నియమించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పంగులూరు మండలంతో సహా 5 మండలాల నుండి 25 కార్లలో సభకు బయలుదేరడానికి ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. మిగిలిన నియోజకవర్గాలలోని ఇంచార్జ్ లు అక్కడి నాయకు లు,కార్యకర్తలు అందర్నీ సమన్వయం చేసుకొని వీలైనంత ఎక్కువ మంది సభకు హాజరై సభను జయప్రదం చేయాలన్నారు.

ముగిసిన నాటక ప్రదర్శనలు

విశాలాంధ్ర - చీరాల రూరల్: చీరాల కె జి ఎం గరల్స్ హైస్కూల్ ఆవరణలో జరుగుతున్న కళాంజలి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటక ప్రదర్శనలు ముగిశాయి. గత ఐదు రోజులుగా వివిధ నాటక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఆలోచనలు రేకెత్తించే ప్రదర్శనలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. కార్యదర్శి సాంబశివ రావును సభ్యులు ఘనంగా సత్కరించారు. పోటా పోటీ ప్రదర్శనలు ప్రేక్షకులకు చివరివరకు వినోదాన్ని పంచాయి. ప్రతి సంవత్సరం నాటక ప్రదర్శనలు విజయవంతం చేస్తున్న చీరాల ప్రజలకు సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కర్లపాలెంలో ఎర్రజెండా రెపరెపలు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం మండలంలో మేడే సందర్భంగా ఎర్రజెండాలు రెపరెప లాడాయి. సీపీఐ ఏఐటీయూసీ బీకేఎంయూ జెండాలను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. కర్లపా లెం ఐలాండ్ సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఐలాండ్ సెంటర్లో ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు షేక్ జిలాని ఆవిష్కరించారు. రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం పక్కన ఏఐటీయూసీ జెండాను రిక్షా కార్మికులు ఆవిష్కరించారు. గణపవరంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా పారిశుధ్య కార్మికులు, కర్లపాలెంలో యారియా మూతా ఆధ్వర్యంలో బీకేఎంయూ జెండాను సింహాద్రి శివయ్య ఆవిష్కరించారు. యజలిలో రిక్షా కార్మికులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దారు కార్యాలయం వద్ద పిట్టు కాసులరెడ్డి ఆవిష్కరించారు. గణపవరంలో బస్టాండ్ వద్ద శవనం హరిబాబురెడ్డి, నాగిరెడ్డిలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఏఐటియూసి బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు,ఎర్రకండువాలా మూతా యూనియన్ నాయకులు ముత్తి రెడ్డి నాగేశ్వరావు, ఆటో యూనియన్ నాయకులు షేక్ షబ్బీర్ రవి, రఫీ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని బావాజీపాలెం, అముదాలపల్లి గ్రామాలలో జరుగు తున్న ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పని వివరాలు, కూలీల హాజరు రికా ర్డులను ఎంపీడీవో పరిశీలించి ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు.

షిర్డి సాయిబాబా మందిర వార్షికోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : స్థానిక వీర రాఘవపేటలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరం 29వ వార్షికోత్సవం గురువారం నుండి ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ఏడు గంటలకు కలశ స్థాపన మరియు విఘ్నేశ్వర పూజ కార్యక్రమం ఆలయ ధర్మకర్త కుమార్తె శ్రీమతి మారిశెట్టి ఇందిరా సాయి జ్యోతిరామ్, సాంబశివరావు పుణ్య దంపతులచే జరిపించారు. ఆర్యవైశ్య మహిళా సమాజం వారిచే విష్ణు సహస్ర పారాయణం, లలితా సహస్ర పారా యణం నిర్వహించారు. సాయంత్రం 6.30 నిమిషా లకు శ్రీ నటరాజ నృత్యాలయం మంగళగిరి వారిచే కూచిపూడి భరతనాట్యం కార్యక్రమాన్ని ఆర్గనైజర్ శ్రీమతి బట్టు తిరుమల కళ్యాణి నేతృత్వంలో నిర్వ హించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరు ఆంజ నేయులు కార్యదర్శి రాంబాబులు పర్యవేక్షించారు.

కార్మికులకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల న్యాయ సేవాధికార సంస్థ- చీరాల ఆధ్వర్యంలో చీరాల మునిసిపల్ కార్యాలయంలో అంత ర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం సుధ హాజరై కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా మే 1వ తేదిన కార్మిక దినోత్సవాన్ని జాతి,మత,లింగ, ప్రాంతీయ భేదాలతో సంబంధం లేకుండా ఎంతో సంతోషంతో జరుపుకుంటారని శు భాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడటంలోను, వేతనాలను మెరుగుపరచ డంలోను, మెరుగైన పని పరిస్థితులను సాధించడంలోను కార్మికులు సాధించిన పురోగతిని,చేసిన కృషి, పొందిన విజయాలను గుర్తించి, వారిని స్మరించుకోవడానికి కార్మిక దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటా రని అన్నారు. సమాన పనికి సమాన వేతనాలు పొందడం ప్రతి కార్మికుని యొక్క హక్కు అని అన్నారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం గురించి, లోక్ అదాలత్ సేవల గురించి, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు తీసుకోవలసిన చర్యల గురించి, పీ ఎం భీమా యోజనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి రమేష్ బాబు, కార్మిక నాయకులు ఏ బాబురావు,కె దాసు, డి నాగేశ్వరరావు, పియల్ వీలు ఎస్ డి మతీన్, డి ఇమ్మానియేలు, జి సాయికృష్ణ, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెరుగైన పనితనాన్ని ప్రదర్శిస్తున్న కార్మికులు రత్నావళి, కోటమ్మలను సత్కరించారు.

ఆర్టీసీ డిపోలో మేడే వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల డిపోలో మేడే సందర్భంగా బాపట్ల డిపోలో సీనియర్ కామ్రేడ్ బిసుజాత మేడే జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిటివలి, బాపట్ల జిల్లా కార్యదర్శి వైయస్ రావు, డిపో కార్యదర్శి నరసింహారావు, డిపో అధ్యక్షులు చంద్రశేఖర్, సిసిఎస్ డెలికేట్ నారాయణ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులు నిరసన

విశాలాంధ్ర-దొనకొండ: వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును రద్దు చేయాలంటూ దొనకొండలోని ముస్లిం సోదరులు బుధవారం రాత్రి విద్యుత్ దీపాలు ఆర్పి ప్రత్యేక నిరసన తెలిపారు. ఆల్ ఇండియా ముస్లిమ్స్ పర్సనల్ లా వారి ఆదేశాల మేరకు రాత్రి 9 నుండి 9.30 గంటల వరకు మజీదులు, గృహాలు, వ్యాపార దుకాణాలు, వీధుల్లో విద్యుత్ దీపాలను ఆర్పివేశారు. ముస్లిం పెద్దలు యండి కాశిమ్, షేక్.సర్దార్, షేక్.రసూల్‌బాషా, కరిముల్లా, రఫీ, అజీమ్ తదితరులున్నారు.

దాహార్తి తీర్చేందు కోసం చలివేంద్రం

విశాలాంధ్ర-దొనకొండ: వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకై చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎస్ఐ టి.త్యాగరాజు పేర్కొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ అవరణలో ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సేవా సంస్థ ద్వారా ప్రభుదాసు చేస్తున్న పలు సేవలతో పాటు వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుంటు జాకోబు, పల్లె బ్రహ్మయ్య, మోహన్‌రావు, షేక్.రసూల్‌బాషా, ఐజక్ డయన్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభను జయప్రదం చేద్దాం

- బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు

విశాలాంధ్ర - బాపట్ల : నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను జయప్రదం చేద్దామని బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తెలిపారు. ఆయన కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో రాజధాని నిర్మాణం చేసేందుకు ఎన్నో ప్రయాసలు పడుతున్నారని రాష్ట్ర ప్రజలుగా మన వంతుగా మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు కృషి అభినందనీయమన్నారు.

గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్రానికి ఆదాయ వనరులు రాలేదని దుర్మార్గమైన ప్రభుత్వ విధానాల వల్ల పెట్టుబడుదారులు రాష్ట్రం వైపు చూడలేదన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర పురోభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ సభకు లక్షలాదిక పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తానికొండ దయా బాబు ఫరీద్‌లుఉన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర - సింగరాయకొండ: ప్రజా సమస్యలపై కార్మిక సంఘాలు పోరాటపటమను సాధిస్తూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా సింగరాయకొండ మండల పరిధిలోని ఏఐటియుసి ఆధ్వర్యంలో మండల కార్మిక ముఠా వర్కర్స్ యూనియన్ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘాల సమ్మేళనంతో సిపిఐ కొండపి నియోజకవర్గ కార్యదర్శి కె వీరారెడ్డి మేడే జెండాను గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ నేపథ్యంలో కె.వీరారెడ్డి మాట్లాడుతూ వాడవాడలా పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాలను ఎగురవేసి కార్మిక ఉద్యమ స్ఫూర్తిని రగిలించామని తెలిపారు. ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రం కాల రాస్తోందని విమర్శించారు. మరలా పోరాటంతోనే వాటిని సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని మేడే ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గద్దల బాలకోటయ్య, షేక్ జాకీర్ హుస్సేన్, డి బాలాజీ రెడ్డి, కూరగాయల యూనియన్ అసోసియేషన్ నాయకులు రామిరెడ్డి, రాయ ప్రసాదు, చిన్న, సురేష్,

కార్మిక ముఠా కార్మికులు శ్రీను,మాధవ, సుబ్బారావు, గోవర్ధన్, మాధవరావు పాల్గొన్నారు.

కొనకనమిట్లలో.....

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో సిపిఐ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవనం పై సిపిఐ జెండాను మండల సిపిఐ కార్యదర్శి కే కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిపిఐ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు పివి కొండయ్య ,పిల్లి చిన్న ,పిచ్చయ్య సిగినం శ్రీనివాసులు పి కాంతారావు సిపిఎం

నాయకులు పి బాల నర్సయ్య ఏ శ్రీనివాసులు పాల్గొన్నారు అనంతరం అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.

సీపీఎం,సీఐటీయూ ఆధ్వర్యంలో....

మండల కేంద్రమైన కొనకనమిట్లలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా సిపిఎం జెండాను సిపిఎం నాయకులు పి బాల నరసయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ శ్రీనివాసులు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం

స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్‌ఛార్జి

సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.టి కృష్ణబాబు

విశాలాంధ్ర-మద్దిపాడు,నాగులుప్పలపాడు : మద్దిపాడు మండలంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్చార్జి సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన నాగులుప్పలపాడు. మండలంలోని కొత్తకోట గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలంలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లో ఉన్న అంజలీ గ్రానైట్స్ ప్యాక్టరీని సందర్శించారు. గ్రానైట్ ఎగుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గుండ్లకమ్మ రిజర్వాయర్ వద్దకు చేరుకుని అక్కడ స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈక్రమంలో వారు తాము చేపలు పట్టుకుంటున్న రిజర్వాయర్ లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి చేపలు పడుతున్నారని వారిని పంపివేయాలని కోరారు. రిజర్వాయర్ పరిసరాలలో తాము చేపలు అమ్ముకోవడానికి ఎక్కడా నీడ లేకండా పోయిందని అందువలన తమకు షెల్టర్లు ఏర్పాటు చేస్తే అక్కడే చేపలు అమ్ముకుంటామని వారు స్పెషల్ఛీఫ్ సెక్రటరీని కోరారు.మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సూచించారు. అనంతరం ఆయన నేరుగా మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఔట్ పేషంట్లను రిజిస్ట్రేషన్ చేసే విధానం గురించి ప్రత్యేక యాప్ల గురించి ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ల్యాబ్ను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంత సమయం తీసుకుంటుంది అన్న విషయాలను దగ్గరగా పరిశీలించారు. అనంతరం ఫార్మసీ రూమ్ను సందర్శించి అక్కడ రోగులకు ఇస్తున్న మందులను పరిశీలించి ఆన్లైన్ చేస్తున్నారా లేదా అన్న అంశాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ , మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మండల జయంత్ బాబు, మత్స్యకాఖ జేడీ శ్రీనివాసరావు, డీఎం హెచ్ఐ టి వెంకటేశ్వర్లు మద్దిపాడు ఎంపీడీవో వరప్రసాద్, నాగులుప్పలపాడు ఎంపిడిఓ మహలక్ష్మి, నాగులుప్పలపాడు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ డిటి డి అజయ్ కుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ షేక్ నూరుల్లా, మండల నాయకులు కాకర్ల లక్ష్మివరప్రసాద్ ,గ్రామస్థాయి వైద్య రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

మోదీ అమరావతికి ఎందుకు...?

-ఏపీ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం

విశాలాంధ్ర-ఒంగోలు: అమరావతిని పరిశీలించ డానికి బయలుదేరి వెళు తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డిని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా రాజధానికి సహాయం చేయకుండా చోద్యం చూస్తున్న దేశ ప్రధానిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత ద్రోహిగా తాము చూస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత పది ఏళ్ల కిందట రాజధాని భూమి పూజ పేరుతో మట్టి నీరు ఇచ్చి వెళ్లి నిధులు కేటాయించకుండా విభజన చట్టం లోని ఏ హామీ నెరవేర్చకుండా. వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు అన్నప్పుడు దేశ ప్రధాని చోద్యం చూశాడని రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం సహకరించ లేదని ఈ సందర్భంగా శ్రీపతి విమర్శించారు. మూడు రాజధానులు 30 రాజధానులు అనకుండా ఒకే రాజధాని అది అమరావతి అని పటిష్టమైన చట్టం తీసుకురావాలని రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం దగ్గర మోకరిల్లకుండా నిధులు సమృద్ధిగా కేటాయింపులు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.రాజధాని నీ పరిశీలించడానికి బయలుదేరిన మా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని అడ్డుకోవడం అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం పై బిజెపి అల్లరి మూకలు దాడి చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇది సిగ్గుమాలిన చర్యని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ నాయకుల పైన అవాకులు చవాకులు పేలుతున్నారని స్వతంత్రంలో భాగంగా ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని శ్రీపతి హితవు పలికారు

'మండవ'కు ఘన సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ నగర్ లోని కార్యాలయంలో పత్రికా సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నికైన మండవ మురళీకృష్ణ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్య నీ పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్ లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్ధవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, అలా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగబోయిన భాస్కరరావు,పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్,

వేమూరి. వెంగయ్య.మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగళకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మేడే వేడుకలు

- పలు చోట్ల జెండా ఆవిష్కరణలు
- సీపీఐ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ
- కదం తొక్కిన సీపీఐ,ఏఐటియుసీ కార్మికులు

విశాలాంధ్ర - చీరాల : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సీపీఐ,ఏఐటియుసీ ఆధ్వర్యంలో చీరాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముంతావారి కూడలి వద్ద జండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ ప్రారంభించారు. డిజె కోలాహలంతో ప్రపంచ కార్మికులారా ఏకం కండి నినాదాలతో జండాలు చేతబూని కార్మికులు కదం తొక్కారు. మునిసిపల్ కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరించారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కోటి దాసును ఘనంగా సత్కరించారు. ఆనందోత్సాహాల నడుమ నృత్యాలు చేస్తూ గులాలు చల్లుకుంటూ ముందుకు కదిలారు. రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన జెండాను యనియన్ అధ్యక్షులు కే నాగరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ బోర్డును కార్యదర్శి భాను ఆవిష్కరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయ వద్ద ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ కార్యదర్శి బాసి పైడియా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మేడే ప్రాధాన్యత గురించి బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు సందేశాన్ని ఇచ్చారు. సీపీఐ జండాను సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు, ఏఐటీయూసీ జెండాను అనంతరం ర్యాలీగా బయలుదేరి చీరాల గడియార స్తంభం కూడలి వద్ద సీపీఐ 100 సంవత్సరాల వసంతంలో అమర వీరుల స్థూపాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ ఆవిష్కరించారు చీరాల నియోజకవర్గ సమితి శిలాఫలకాన్ని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మేడ వెంకట్రావు పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్ అమరవీరుల శిలాఫలకాన్ని బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తులశామ్యూల్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం పెట్టబడి దారులకు పట్టం కోడ్లను ప్రవేశపెట్టి, కార్మికుల హక్కులను హరిస్తున్న దన్నారు. నలభై నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి హక్కులను హరిస్తున్నదన్నారు. కార్మికుల హక్కుల కోసం మే నెల 20వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులందరూ ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించు కోవాలన్నారు. జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ 139వ మే డే వేడుకల సందర్భంగా కార్మికులు కలిసికట్టుగా తమ హక్కులను సాధించు కోవాలన్నారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిరుముల ప్రకాష్ సిపిఐ జెండాని ఆవిష్కరించి మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో పనులు చేస్తూ పరంజాపై నుండి జారిపడి మరణించిన ముగ్గురు కార్మికుల కుటుంబాలను ప్రభుత్వ పెద్దలు కనీసం పరామర్శించలేదన్నారు. కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, లేకపోతే లేబర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్మికులు చేసిన కర్రసాము ప్రజలను ఆకట్టుకున్నది. అనంతరం మండల విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట ప్రభుత్వ స్కూలు ఆయాలు భారతి ,నూకరత్నం, సుధాకర్ జండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు జీతాలను రూ.11500 పెంచి ఇవ్వాలని జొన్నద్దుల భారతి కోరారు. ఈ కార్యక్రమాల్లో అచ్యుతుని బాబూరావు, కె వీరాంజనేయులు శ్రీమన్నారాయణ, , ఎస్ శ్రీకాంత్ పున్నారావు, నాగమణి మల్లేశ్వరి సూరాడ శాంతి బత్తుల వీరమ్మ మునిసిపల్ వర్కర్స్. సిపిఐ. ఏఐటీయుసి యూనియన్, ఆటోవర్కర్స్ యూనియన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో విద్య కీలకం

- నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న)
- ఆసరా ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు: దేశ అభివృద్ధికి కీలకం విద్యా విజ్ఞానమని రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి పంచాయతీ మారెళ్ళ గుంట పాలెం ఆశ్రమంలో 9,10 తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు,లెక్కలలో సమ్మర్ కోచింగ్ ప్రారంభించారు. ఆసరా అధ్యక్షుడు చిడి పోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం ,దేశం అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత ప్రధానమైనదని అన్నారు. చదువుతోపాటు ఇంగ్లీషులో మాట్లాడటం చక్కగా రాయగలిగినప్పుడే కార్పొరేట్ సంస్థలు ఉద్యోగాలు ఇస్తాయన్నారు. అదేవిధంగా లెక్కలు అత్యంత ప్రధానమైనవని,ఇంజనీర్లు ఎక్కువగా ఉంటే దేశాభివృద్ధి చెందుతుందని తెలిపారు. మేధావి వర్గం అధికంగా ఉన్న యూరప్ అమెరికాలో ప్రపంచంలో ముందున్నాయని గుర్తు చేశాడు. ప్రముఖ పర్యావరణవేత్త ఎన్విరాన్మెంట్ మాసపత్రిక సంపాదకులు పొత్తూరు నారాయణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తన విజ్ఞానాన్ని ప్రత్యేకించి ఇంగ్లీషు నైపుణ్య స్థాయి పెంచుకోగలిగినప్పుడే రాణించగలడని స్పష్టం చేసారు. పెద్దకొత్తపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పిల్లలు హైస్కూల్ విద్యలోనే గట్టి పునాది ఏర్పరచుకుంటే కళాశాలలో ఇంజనీరింగ్,మెడికల్ తదితర సాంకేతిక విద్యలలో ప్రావీణ్యం సంపాదిస్తారని అన్నారు. ఆసరా ట్రెజరర్ సింగయ్య,రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ మాట్లాడారు. సభ ప్రారంభానికి ముందుగా ఆసరా సహాయ కార్యదర్శి ఎం సి వెంకటేశ్వర్లు ఇంగ్లీషు,లెక్కలలో సమ్మర్ కోచింగ్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఆదినారాయణ, లెక్కల ఉపాధ్యాయుడు మాస్టర్ చంద్రమౌళిలు తరగతులు ప్రారంభించారు.

మోదీ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రధాన మంత్రి మోదీ సభను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు గుదే తారక రామారావు రాయపాటి సీతయ్య కొరటాల వంశీకృష్ణ కోయ సతీష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వజ్జా సుబ్బరామయ్య, హాయ్ సతీష్, కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్, దొడ్డ అప్పారావు, దొడ్డ మహి శ్రీనివాస్, వంకాయలపాటి సుబ్బారావు, వరదబాబు, ఈరప్పనేని వాసు, దరువూరి వీరయ్య చౌదరి, సూరిసెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, గందు వీరశంకర్, గందు గోపీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, నర్రా చంద్రశేఖర్పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్టీఆర్.భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో గురువారం టీడీపీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, నాయకులు తాతా ఏడుకొండలు, గోగినేని రామారావు, పంతాని సాయికుమార్, కొలుసు శ్రీనివాసరావు, ప్రసన్న, వార్డ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు కమిటీ సభ్యులు పింఛన్లు చేసారు.

ఇన్‌ఛార్జి ఆర్ఐగా చంద్రశేఖర్

విశాలాంధ్ర - తాళ్లూరు: తాళ్లూరు ఇన్చార్జి ఆరోగా చంద్రశేఖర్ రావును నియమిస్తూ తహసీల్దార్ సంజీవ రావు గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. ఆర్ ఐ అనూష రెండు నెలల పాటు చైల్డ్ కేర్ లీవ్ పై సెలవుపై వెళ్లటంతో శివ రామపురం విఆర్ ఓ చంద్రశేఖర్ రావుకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు.

ఇండస్ వ్యాలీ పబ్లిక్ పాఠశాలకు ప్రభుత్వం అనుమతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు మండల కేంద్రంలోని కార్తికేయ విద్యసంస్థల క్యాంపస్ నందు 'ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు సెక్రటరీ కరస్పాండెంట్ పి.యశోద శివారెడ్డి తెలిపారు. ఈఏడాది నుంచి ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూలు నూతనంగా ప్రారంభించడానికి గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి గుర్తింపు పొందినట్లు చెప్పారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఆసక్తిగల వారు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం పుస్తకాలు చదివించడం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్ బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పీవీ గురుస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగలు అరెస్ట్...సొత్తు రికవరీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల పట్టణంలోని పువ్వాడ వారి వీధిలో నివాసం ఉంటున్న మువ్వల శివ ప్రసాదరావు గృహంలో ఏప్రిల్ నెల 29వ తేదీన జరిగిన దొంగతనం కేసులో నిందితులను చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ తెలిపారు. చీరాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులైన నవాబ్ పేట నివాసులు షేక్ ఆజాద్, పఠాన్ మునీర్‌లు ఆన్‌లైన్‌లోనూ, ప్రైవేటుగానూ అప్పులు చేసి వాటి ఈఎంఐలు కట్టలేక దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో శివప్రసాదరావు గృహాన్ని ఎంచుకున్నారు అని తెలిపారు. ఆజాద్‌కు కరెంటు పని వచ్చి ఉండటంతో వారి ఇంటిలో కరెంటు బాగు చేస్తున్నట్లుగా నటించి మునీర్ ను కరెంటు తీసివేసి ఇంటిలో దాకున్నేలా చేశాడన్నారు. కరెంటు వచ్చిన తర్వాత శివప్రసాదరావు దంపతులతో పాటు బయటకు వచ్చాడని తెలిపారు. శివప్రసాదరావు దంపతులు బయటకు వెళ్లిన తర్వాత ఇద్దరూ కలిసి బీరువాలో ఉన్న సుమారు 125 సవర్ల బంగారునగలు, రూ. 150000 డబ్బులు తీసుకుని పరారయ్యారని తెలిపారు. హాస్పిటల్ నుండి వచ్చిన శివప్రసాదరావు కారం పొడి చల్లి ఉండటం, బీరువాలో బంగారం , డబ్బు దొంగతనానికి గురి కావడం గమనించి పోలీసులకు తెలిపారన్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను కనుగొని వారివద్ద నుండి సుమారు 125 సవర్లు బంగారం, రూ.150000ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఉపయోగించిన స్కూటీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టి కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు. నేరం జరిగిన తక్కువ సమయంలో ముద్దాయిలను పట్టుకుని వారి వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన డీఎస్పీ మొహ్మద్ మొయిన్, సీఐ ఎస్ సుబ్బారావు, ఎస్సై జి రాజ్యలక్ష్మి, పోలీసు సిబ్బంది పి నాగరాజు, టి శ్రీనివాసరావు, బి అచ్చయ్య, బి బాలచంద్ర, బ్రహ్మయ్య, రవూఫ్‌లకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి రివార్డు ప్రకటించినట్లు తెలిపారు.